క్లుప్తంగా

జగనన్న వస్తేనే సంక్షేమ ఫలాలు



కొత్తపట్నంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

కొత్తపట్నం: పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు అన్నారు. ఆదివారం కొత్తపట్నం, గుండమాల, ఆలూరు, మోటుమాల, పాదర్తి రంగాయపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట, గమళ్లపాలెం, రాజుపాలెం, గాదెపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాల గురించి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. మండలంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి గురించి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తంబి కాంతారావు, తంబి నరసింహరావు, ద్వారం నాగరాజు, తంబి సురేష్, రాఘవ, నరేంద్ర, కొండలు, యేసు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆశీర్వచనాలు



వధూవరులను ఆశీర్వదిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

కొత్తపట్నం: మండలంలోని గమళ్లపాలెంలో వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకుడు తాతా ఉమామహేశ్వరి, తాతా శ్రీనివాసరావు దంపతుల కుమార్తె జ్యోత్స్నకు, వైఎస్సార్ సీపీ నాయకుడు తుళ్లూరి సుబ్బారావు, సత్యవతి దంపతుల కుమారుడు సాయికుమార్‌కు ఆదివారం రాత్రి వివాహం జరిగింది. ఈ వేడుకల్లో వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, ఎంపీటీసీ చలంచర్ల తిరుపతమ్మ, దాచూరి గోపాల్‌రెడ్డి, తాతా నాంచార్లు, తాతా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికే మళ్లీ పట్టం కడదాం

- అర్హులందరికీ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- ఒంగోలు నగరంలోని 50వ డివిజన్‌లో మన ఒంగోలు–మన వాసన్న ప్రచారం



బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు



ప్రచార రథంపై అభివాదం చేస్తున్న బాలినేని

ఒంగోలు సెంట్రల్: ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి ఆయనను గెలిపిస్తాయని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. మన ఒంగోలు–మన వాసన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం జయ ప్రకాశ్ నగర్ కాలనీ, చైతన్య కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను, అగ్రకులాల్లోని పేదలను ఆదుకున్నారన్నారు. మేలు పొందిన వర్గాల వారంతా మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. అందువల్లనే మునుపెన్నడూ లేని విధంగా మేమంతా సిద్ధం సభలకు, బస్సు యాత్రలకు ప్రజలు తరలివెళ్లి సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. డివిజన్‌లో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కావాలంటే తనను బలపరచాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించామని చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, టీడీపీ నేతలు ఎన్నో కుట్రలు పన్నినా నగరంలో 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టిస్తానని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో మరొకసారి టీడీపీకి బుద్ధి చెప్పాలని, తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి నివాసంలో వారికి ఒంగోలులో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందించారు. డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి శ్రీనివాసరావు, డివిజన్ కార్పొరేటర్ ఏ ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు, జే సురేష్, 44వ డివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు గల్ల దుర్గా, డివిజన్ మహిళా నాయకురాలు జల్లిపల్లి సుబ్బులు, రజని, మంజుల, అనిత, చంద్ర, లక్ష్మణరావు, విశాఖ్, అజయ్, ఏడుకొండలు, కోటి, రాజు, దుర్గా, చక్రపాణి, డి ప్రభాకర్, రవి, బేతంపూడి భాస్కరావు, మారుతి, వేణు, నరేష్, శ్రీరామ్, రాజ, కండే రాములు, మణికంఠ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే టీడీపీ కూటమి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే..
- ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- వైఎస్సార్ సీపీలో 40 కుటుంబాలు చేరగా, పార్టీ కండువాలు వేసి ఆహ్వానం



ఒంగోలు 48వ డివిజన్‌లో పార్టీలో చేరుతున్న వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సెంట్రల్: ప్రజలను మభ్యపెట్టేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు కూటమి కట్టారని, వారిని నమ్మవద్దని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు నగరంలోని 48వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ జాయింట్ సెక్రటరీ షేక్ జానీ, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి వీరు ఆధ్వర్యంలో ఆదివారం 40 కుటుంబాలకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక బైపాస్ రోడ్డు పక్కనున్న జానీ ఆటో కన్సల్టెన్సీ వద్ద షేక్ జానీ మనువడు జాహిద్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలినేని ముఖ్య అతిథిగా హాజరై జాహిద్‌ను ఆశీర్వదించారు. అనంతరం డివిజన్‌కు చెందిన సాదిక్, నిజాం, వెంకటేశ్వర్లు, అంజి, కోటి, భరత్, బాష (పండ్లకొట్టు), రహీమ్, షరీఫ్, ఇస్మాయిల్, జమీల్, అబ్దుల్లా, ప్రేమ్‌కుమార్, ఏసు, వెంకటేశ్వరరెడ్డి, నాగూర్, రఫీ, కిరణ్, మౌశాలి, రహంతుల్లా, ఖుషి, సమీనా, తహసీన్, సాధికున్నీషా, రబీనా, ప్రకాశ్, రసూల్, ఖాశిం, మదార్ వలి, హుస్సేన్‌తో పాటు వారి స్నేహితులు అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి బాలినేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే పరమావధిగా పరిపాలన చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకే కూటమి కట్టి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై చంద్రబాబు చేస్తున్న అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కఠారి శంకర్, డివిజన్ ఇన్‌చార్జి పిడుగు శేషిరెడ్డి, నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, బ్రహ్మారెడ్డి, గురవారెడ్డి, బొప్పర జ్యోతి, పల్లా అనురాధ, గృహలక్ష్మి, రమణమ్మ, మాధవి, బత్తుల స్టీఫెన్, మాధవ, బాదులు, ఏడుకొండలు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా బాలినేని శ్రీనివాసరెడ్డిని పార్టీ శ్రేణులు గజమాలతో ఘనంగా సన్మానించారు.



గాంధీ దంపతులను సత్కరిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

గాంధీ సేవలు అభినందనీయం

- మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తెల్లమేకల గాంధీ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. గాంధీ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం చీమకుర్తిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెల్లమేకల గాంధీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 38 సంవత్సరాలుగా సేవలందించడం ద్వారా ఎంతో మంది అభిమానం చూరగొన్నారని గుర్తు చేశారు. అనంతరం గాంధీ దంపతులను శాలువాతో కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీ జవహర్, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చలువాది బదరీనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి...



కొత్తపట్నంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న 120 కుటుంబాల వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో 120 కుటుంబాలు చేరిక

కొత్తపట్నం: వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో 120 కుటుంబాలు ఆదివారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. స్థానిక అమరా గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తంబి కాంతారావు, కోకు రాఘవ ఆధ్వర్యంలో ఓరుగంటిరెడ్డిపాలెం నుంచి కొన్ని కుటుంబాలు, పాన్నం ఏడుకొండలు, అద్దూరి బాషా, మాకాని కృష్ణారావు, ఇండ్ల ఏడుకొండలు, నాయుడు శ్రీను ఆధ్వర్యంలో డీటీ, డీడీ, చాకిరేవుమిట్టకాలనీ నుంచి మరి కొన్ని కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ బాలినేని ప్రణీత్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఇంత మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరతారని తాము కూడా ఊహించలేదన్నారు. పథకాలు మళ్లీ అమలు కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం అందరూ మద్దతివ్వాలని, ప్రతిఒక్కరూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ప్రణీత్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి యల్లమందారెడ్డి, నాయకులు మార్టూరి చక్రారెడ్డి, తంబి కాంతారావు, ఏ బాషా, మాకాని రామకృష్ణ, అద్దూరి మస్తాన్, బాపట్ల వినోద్ కుమార్, మాకాని ఆదినారాయణ, యాకసిరి రమేష్, మాకాని చిరంజీవి, యాకసిరి రాజేష్, ఎం.ప్రభుదాస్, ఇండ్ల రాజ్‌కుమార్, పి.ఆంజనేయులు, చలంచర్ల చెంచయ్య, కత్తి బాలకృష్ణ, హరికృష్ణ, కత్తి శివాజీ, కత్తి అశోక్, చలంచర్ల బాలస్వామి, కె.శివకృష్ణ, పి.సుదీర్, కె.ప్రసాద్, ఎం.విష్ణువర్ధన్, కె.రాఘవ, ఎం.శ్రీను, పి.సాయి, ఎస్.అజయ్, బి.బాలాజీ, ఎం.శివారెడ్డి, కె.శ్రీను, కె.గోపి, డి.సుబ్బారెడ్డి, కె.ఆంజనేయ, పి.అర్జున్, లోకేష్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు బంకా శ్రీధర్, యూత్ అధ్యక్షుడు ద్వారం నాగరాజు, తంబి వెంకటేశ్వర్లు, కోకు రాఘవ, రామలింగం సుధాకర్‌రెడ్డి, రామ్మోహన్, మరపాల సుధాకర్‌రెడ్డి, తిరుపతిరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం..

- జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి
- ఇస్లాంపేటలో ఎన్నికల ప్రచారంలో బాలినేని శ్రీకావ్య



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్యవైశ్య ప్రముఖుడు చుండూరి ఉపేంద్రకు కరపత్రం అందిస్తున్న బాలినేని శ్రీకావ్య

ఒంగోలు టౌన్: నగరంలోని ఇస్లాంపేటలో ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు బాలినేని శ్రీకావ్య ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలు ఆమె వెంట ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐదేళ్లుగా సీఎం జగనన్న పాలనలో నిరుపేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు ప్రస్తుత ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని, జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ప్రతి ఇంటికీ జరిగిన మేలును తెలుసుకుని బాలినేని శ్రీనివాసరెడ్డికి ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే పదవిని ఒక అలంకారంగా బాలినేని శ్రీనివాసరెడ్డి ఏనాడూ భావించలేదన్నారు. ప్రజలకు సేవ చేయకుండా పదవులు మాత్రమే అనుభవించడం ఇష్టం లేని నాయకుడు బాలినేని అని తెలిపారు. ఆయనను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. తమ ఇంటి వద్దకు వచ్చి సాయం అడిగిన వారికి లేదనకుండా సాయం చేసే మనసున్న నాయకుడు బాలినేని అని కొనియాడారు. బాలినేని గెలిస్తే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, జగనన్న నేతృత్వంలో నిరుపేదల ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇంటి వద్దకే పింఛన్లు, రేషన్, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి, పథకాలు అమలు చేసిన జగనన్న రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఒంగోలులో ఇళ్లు లేని నిరుపేదలకు ఎన్నికల తర్వాత 9 నెలల్లోపు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇప్పటికీ ఇంటి స్థలం మంజూరుకాని వారెవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా బాలినేని కుటుంబం అండగా ఉంటుందని శ్రీకావ్య భరోసా ఇచ్చారు. ఇస్లాంపేట 2వ లైనులో చుండూరు ఉపేంద్ర ఇంటికి వెళ్లిన కావ్యను వారు సాదరంగా ఆహ్వానించారు. ఆర్యవైశ్యులకు ఆరామక్షేత్రం, గోశాల ఇచ్చారని, ఆయన రుణం తప్పనిసరిగా తీర్చుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, కార్పొరేటర్ షేక్ నూర్జహాన్, నాయకులు షాజహాన్, నగర అధ్యక్షుడు మునవర్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాలేషా, జిల్లా నాయకులు చాంద్ బాషా, ఖాదర్ బాషా, ఆసిమ్, హయాతి, సాదిక్, మాబు, బొమ్మినేని మురళి, బ్రహ్మారెడ్డి, జిల్లెలమూడి రమాదేవి, సగినా, షకీల్, రబ్బానీ, సయ్యద్ జాఫర్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై ప్రసన్నచెన్నకేశవస్వామి



హనుమంత వాహనంపై ఊరేగుతున్న ప్రసన్నచెన్నకేశవస్వామి



దేవతల వేషధారణలో విద్యార్థులు

ఒంగోలు మెట్రో: స్థానిక కేశవస్వామిపేటలోని ప్రసన్న చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నాలుగో రోజు ఉదయం ఎనిమిది గంటలకు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిత్యహోమ క్రతువులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు చందు డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి ఏడు గంటలకు ప్రసన్న చెన్నకేశవస్వామికి హనుమంత వాహనంపై వైభవంగా నగరోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో నారాయణ విద్యార్థుల సత్తా

ఒంగోలు సబర్బన్:

జాతీయ స్థాయి పోటీల్లో ఒంగోలు నగరంలోని దారావారితోటలో ఉన్న నారాయణ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులు సత్తా చాటారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లిష్, కంప్యూటర్స్, సోషల్, జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఆదివారం ఒలింపియాడ్ స్కూలు ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. విద్యార్థులను ఏజీఎం పెద్దిరెడ్డి అభినందించారు. ర్యాంకులు సాధించిన వారికి పతకాలు, ప్రశంసపత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శరత్, ప్రిన్సిపాల్ వేదవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.